
# అవినీతి అంచున....



పాలగిరి వేణు

చిన్న దగ్గు దగ్గాడు శంకరయ్య...

తలెత్తి శంకరయ్య వైపు అదోలా చూసి మళ్ళీ పనిలో నిమగ్నుడయ్యాడు అనంత శయనం.

"అయ్యా!"

"చూడండి శంకరయ్యగారూ! మరీ విసిగించకండి...ఈ మధ్యాహ్నం మీ అప్లికేషను చూసి శాంక్షనుకోసం మానేజర్‌గారికి పంపుతాను. మీరు రేపు వుదయం రండి..." అంటూ చిరాకులోనే అభయహస్తాన్ని చూపించాడు శయనం.

"అలాగే బాబూ! అంతా మీ దయే!..." అంటూ చేతులు నలుపుకుంటూ వినయవిధేయ తలతో నిలబడ్డాడు శంకరయ్య.

"ఒట్టి దయేనా? ఇంకేమైనా?..."

"ఎంత మాటండి బాబూ! మీ ఋణం వుంచుకోంలేండి" అంటూ మరింత వంగిపోతున్నాడు శంకరయ్య.

చిర్నవ్వుతోనే "యిక వెళ్ళొచ్చు" అంటూ సైగ చేసి మళ్ళీ ఫైల్లోకి దూరిపోయాడు శయనం. శంకరయ్య హుషారుగా వెళ్ళిపోయాడు మరోసారి శెలవు తీసుకుంటూ.

శయనం సీటే అలాంటిది. వచ్చిన 'లోన్ అప్లికేషన్స్' ప్రాసెస్ చేసి, మానేజర్‌గారికి పంపడం, మంజూరయి వస్తూనే 'పే'సెక్షనుకు పంపడం...దరఖాస్తుదారులు శ్రమను చూసి యిచ్చింది పుచ్చుకోవడం, ఇచ్చిందంతా పుచ్చుకోరు దానికూ్కడ ఓ పద్ధతి...పద్ధతికి తగ్గట్టు 'రేట్లు' వున్నాయి. 'రేట్లు' తగ్గవు. తగ్గితే వాటాల్లో గొడవ వచ్చేస్తుందిమరి. శయనం సీటుకూ్కడ ఓ రేటుంది. కొన్ని వేలు ఖర్చు చేసి ఆ కుర్చీ సంపాదించాడు శయనం. ఆదివారంకూడ ఆఫీసుకు ఎందుకు శెలవుండాలో మరి? అనవసరం...శెలవు వుండడంవల్ల కొంత ఆదాయం తగ్గుతుండమరి. అలాంటి ఆలోచనాపరుడు శయనం.

మరుసటి రోజు వుదయం పదిన్నరకంతా శంకరయ్య చేతులు కట్టుకొని హాజరయ్యాడు శయనం ముందు.

"అదృష్టవంతుడివి శంకరయ్యా! నిన్న మధ్యాహ్నమే నీ 'లోను' మంజూరు కావడమేమిటి? చెక్కుకూడ అయిపోవడమేమిటి? భలే యిదిగా జరిగిపోయిందయ్యా!..." అంటూ శయనం తన టేబిల్ డ్రాయర్లోంచి చెక్కు బైటకు తీశాడు.

"అంతా మీ దయే సార్!!"

"మరి...మరి..." నానుస్తున్నాడు శయనం.

"రాండి సార్! అలా బైటకు వస్తారా?"

"అవసరం లేదయ్యా మొగడా! నీ దగ్గర ఏభై కు చిల్లర తీసుకుంటున్నానంతే!"

"అయితే! ఇది వుంచండి..." అంటూ శంకరయ్య ఓ కవర్ని అందించాడు.

"ఇదేంటి! బరువు చాలా తక్కువుంది"

"కవర్లో ఇరవై వుంచానండి."

"తప్పు శంకరయ్యా! ఏభై యిచ్చుకోవాలి."

"అదేంటిసార్? ఐదు వందల లోనుగ్గాను ఏభై యిచ్చుకోవాలా?"

"నెమ్మదయ్యా! నెమ్మది...అన్నిటికి రేట్లు పెరిగినట్లే దీని రేటుకూడ పెరిగిందయ్యా! దీంట్లో ఎన్ని వాటాలు...నాకొచ్చేది ఎంతో తెలుసా?"

"తెలియదండీ! మీరు చెప్పందే!... మీరు చెప్పండి నేను తెల్సుకుంటాను."

"ముష్టి ఐదు రూపాయలు."

"అయ్యో! పాపం...మిమ్మల్ని చూస్తే జాలేస్తోంది సార్!..."

"నన్ను చూసి జాలిపడుతున్నావా? శంకరయ్యా!"

"అవునయ్యా!"

"మరికొంత జాలిపడి ఇంకో యిరవై... మొత్తం నలభైకి సర్దవయ్యా! మా వాళ్ళకు నేనేదో చెప్పి సర్దుతాలేగానీ! ఏం చేద్దాం...మరీ తెలిసినవాడివయ్యావు..."

"నలభై యిచ్చేంత జాలిపడడంలేదండి నేను...ఓ ముప్పై వరకు జాలిపడ్తాను."

"అంతేనంటావా? శంకరయ్యా! ఇంకో పది రూపాయలంత జాలి నా మీద నీకు లేదన్న మాట."

"లేదంటే! లేదండీ!!" మరీ ఖచ్చితంగా చెప్పాడు శంకరయ్య.

శయనం చెక్కు శల్యపరీక్ష చేశాడు.

"ఏమిటో ఈ మధ్య చెక్కులుకూడ తప్పు రాస్తున్నారయ్యా మావాళ్ళు...నేను అనుకున్నట్లే అయింది. చూశావా! శంకరయ్య బదులు షంకరయ్య అని రాశేసారు. ఓ పనిచేయి నీవు ఉదయం వస్తే కొత్త చెక్కు రాయిస్తాను లేదా ఓద్దుపాటు చేసి మానేజరుగారి సంతకం చేయిస్తాను...రేపు వుదయం తప్పక రావాలి మరిచిపోకు...ఇక నీవెళ్ళొచ్చు.

శంకరయ్య గుండెల్లో రాళ్ళుపడ్డాయి.

"సార్! సార్!! శంకరయ్య అయినా షంకరయ్య అయినా ఒకటేనండీ! శంకరయ్య, షంకరయ్యకూడా నేనేనండి...మీ ఆఫీసుకు రేపు శెలవండి...ఉగాదికదండీ! మళ్ళీ ఎల్లుండి రావాలంటే ఎంత శ్రమ?" అంటూ శంకరయ్య నీళ్లు కారిపోసాగాడు.

"అవును షంకరయ్యా! మీ మీద జాలి పడ్తున్నాను".

"వద్దు సార్! తప్పదనుకుంటే మీ మీదే నలభైకి జాలిపడ్తున్నా సార్!"

కవరు బరువు రెండింతలయింది.

చెక్కును అందుకుంటూ "సార్! నాదో చిన్న సలహా!"

"ఏంటది?"

"మీ రేట్లేమిటో కిరాణా దుకాణంలా ఓ చిన్న బోర్డు మీద రాయించి మీ సీటు దగ్గర వేలాడించండి సార్! వస్తా!! బ్యాంకుకు టైములేదు."

"ఆగు శంకరయ్యా! సలహా విని చాలా

**అనంతశయనం నిజాయితీ మీద ఇటూంయువు పరాంకుశానికి ఎలాంటి గౌరవం లేదు...వచ్చిన దరఖాస్తుదారులందర్ని శల్య పరీక్ష చేస్తుంటాడు. శయనానికి వచ్చిన సమర్పణల గురించి వాకబు చేస్తుంటాడు.**

పంతోషమయిందయ్యా! ఇన్నాళ్ళు చెప్పేవాడు లేకపోయాడు. అది సరేగాని...నాదో చిన్న రిక్వెస్ట్... మాకూ ఒకడున్నాడు జటాయువు పరాంకుశం...మిమ్మల్నడుగుతాడు నాకెంత సమర్పించారని. నలభై అని చెప్పక...ఓ ఇరవై అని చెప్పు. ఒకే! థ్యాంక్స్...మళ్ళీ కలుద్దాం."

అనంతశయనం నిజాయితీ మీద జటాయువు పరాంకుశానికి ఎలాంటి గౌరవం లేదు...వచ్చిన దరఖాస్తుదారులందర్ని శల్య పరీక్ష చేస్తుంటాడు. శయనానికి వచ్చిన సమర్పణల గురించి వాకబు చేస్తూ, అతడి నిజాయితీని లెక్కపెట్టూండడము పరాంకుశం విధ్యుక్త ధర్మాల్లో ఒకటి.

గేటు దగ్గర పరాంకుశం ఏదో అడుగుతున్నాడు శంకరయ్యను. శంకరయ్య రెండు వేళ్లూ చూపించి బయటపడ్డాడు. శంకరయ్య నిజాయితీని మెచ్చుకున్నాడు శయనం.

వచ్చిన దరఖాస్తులన్నీ చకచక లాగించేశాడు అనంతశయనం.

'లంచ్'కు యింకా పది నిముషాలుంది.

ఇంతలో రత్నం ఒక 'సర్క్యులర్' తెచ్చాడు 'లాల్ బహద్దూర్ స్టేడియంలో రష్యా వాళ్ళకు, ఇండియా వాళ్ళకు ఫుట్‌బాల్ మ్యాచట... వెళ్ళేవాళ్ళు మధ్యాహ్నం రెండు గంటలకు వెళ్ళిపోవచ్చునీ. స్టాఫంతా ఫైళ్ళు సర్దేసి, బయల్దేరారు. పరాంకుశం "మీకో వుత్తరం వచ్చిందంటూ" అనంతశయానికి తెచ్చి యిచ్చాడు. అనంతశయనం బామ్మర్ది నిరంజనం ఎల్. ఐ సీ. ఆఫీసులో ఏవో 'లోను'కై అప్లికేషను ఒక నెల క్రితం పంపాడు. అతీగతీ తెలియడంలేదని, తనను వెళ్ళి వాకబు చేయమని, డబ్బుతో చాలా అవసరమని రాశాడు. ఎల్.ఐ.సీ.లోను ఆలస్యమయేట్లుగా వుంటే తను ఓ రెండు వేలు సర్దమని, అర్జంటుగా పంపించమని కూడ రాశాడు నిరంజనం. ఉత్తరం చదువుతూనే అనంతశయానికి గుండె గుభేలుమంది. రెండువేలు తనెక్కణ్ణించి తేవాలి? ఎందుకైనా మంచిది ముందు ఎల్.ఐ.సీ. ఆఫీసుకెళ్ళి నిరంజనం అప్లికేషను గురించి తెలుసుకోవాలి...లేకపోతే రెండు వేలు తననెత్తిమీద పడేట్టుగా వుంది అంటూ తనుకూడ ఫైళ్ళు సర్దేసి పైకి లేచాడు అనంతశయనం, సైకిలెక్కాడు.

"సార్ ! సార్ !!" వెనక పరాంకుశం...

"ఏంటి పరాకుశం అంతా కులాసాయేగా?"

"కులాసా గురించి అలా వుంచండి సార్! శంకరయ్య ఎంతిచ్చాడు?"

"ఇరవై"

"నాతో ఏభై యిచ్చానన్నాడు... మరి మీరేమో?"

ఖంగుతిన్నాడు శయనం... "అమ్మా నాయాలా!" అంటూ లోలోన తిట్టాడు.

"నా మాటల్లో అంత నమ్మకం లేదంటావా? పరాంకుశం?"

"అమ్మమ్మ! ఎంత మాటన్నారండీ! చూస్తున్నాగా ఆర్నెల్లనండి... అవన్నీ ఎందుకు గానీండి నా ముడుపు చెల్లించండి..."

అనంతశయనం జేబుల్లోంచి తనకు నచ్చిన నోటును తీసి పరాంకుశం చేతిలో వుంచాడు... పరాంకుశానిక్కూడ ఆనోటు నచ్చినట్లుంది ... వెళ్ళిపోయాడు...

సైకిల్ హుషారుగా వేగంగా తొక్కుతున్నాడు అనంతశయనం. మసాబ్‌ట్యాంక్, పిక్చర్ హౌస్ దాటాడు.

అయోధ్య హోటల్ చౌరస్తా...

అరేరే! ఆఅమ్మాయి ఎంత అందంగా వుంది ఎంత వయ్యారంగా నడుస్తోంది. ఏ అప్సరసో? శాప కారణంగా దివి నుండి భువికి వచ్చినట్లుంది. అనంతశయనంలో తీయని బాధ పిండేస్తోంది గుండెల్లో వేగం పెరిగింది, అమ్మాయి అందాన్ని ఆస్వాదిస్తూ ఒక ప్రక్క. రెండో ప్రక్క సైకిల్ని ఆఘ మేఘాల మీద తీసుకెళ్తూంటే, ఓ బలమైన చేయి అనంతశయం సైకిల్ హ్యాండిల్ మీద పడింది. అనంతశయం ఆగిపోయాడు. ఎదురూగ్గా మీసాల పోలీసు.

"క్యా! భాయ్‌సాబ్! సిగ్నల్స్‌నై దేఖరయ్" అంటూ ముందుకు వంగి సైకిల్ ముందు చక్రంలో గాలి తీసేసి యిక వెళ్ళొచ్చు అన్నట్లు ఫోజు పెట్టాడు. యింకో అవకాశమంటూ యియ్యకుండానే చంపాడు! ఈ సైకిల్ని తోసుకుంటూ ఎంత దూరం వెళ్ళాలి? సైకిల్ చక్రంలో గాలి ఎక్కడ కొట్టించాలి?? సైకిల్ వాలా" ఎక్కడ దొరుకుతాడు??? పోలీసును తిట్టుకుంటూ సైకిల్ని ముందుకు నడిపించాడు. అనంతశయనం. అరెరే! ఆ అమ్మాయి అన్ని దిక్కులూ చూశాడు మళ్ళీ దివి కెళ్ళిందేమో? ఉసురోమంటూ సైకిల్ని తోసుకుంటూ వెళ్తున్నాడు అలా అర ఫర్లాంగు వెళ్ళాడో లేదో!

'రాండిసార్! చక్రంలో గాలి తగ్గినట్లుంది. గాలి కొట్టమంటారా?" అంటూ వేప చెట్టుక్రింత



ఓ పన్నెండేళ్ళ కుర్రాడు అనంతశయనాన్ని పిలిచాడు. వాడి చేతిలో సైకిల్ పంపు తప్ప యింకా ఏ యితర సామాగ్రిలేదు. చెమట్లు కారుస్తున్నాడు. మకిలి పట్టిన షర్టుతో ముఖాన్ని రుద్దు కొంటున్నాడు.

అనంతశయనం సైకిలు చక్రంలో గాలి నింపాడు పంపుతో.

ముద్దుగా పది పైసలిచ్చాడు అనంతశయనం

"ఏం సార్ ! పది పైసలిచ్చారు, పావలా యివ్వాలండీ !"

"ఒక చక్రంలోనేగా గాలి నింపింది !"

"అవున్సార్ ! రెండు చక్రాలయితే నలభై పైసలు కన్సెషను" అంటూ ఎంతో స్వచ్ఛంగా మాట్లాడుతున్నాడు కుర్రాడు.

"నేను పది పైసలకన్నా ఎక్కువియ్యను."

"అదేంటి సార్ ! అలా అంటారు ప్రతీది ధర పెరుగుతూంటే."

"ఏం గాలి క్కూడా ధర పెరిగిందా ?"

"గాలి క్కూడా ధర పెరిగిందో లేదో మీరే చూస్తున్నారుగా ! ఊ ! ఊ !! కానీండి ఇంకో పదిహేను పైసలివ్వండి "

పదహేను పైసలు కోసం యింకా తంపార్లాడడం బావుండదని యింకో పది పైసలిద్దామని జేబులన్నీ వెదికాడు అనంతశయనం. నోట్లుతగులుతున్నాయేగాని పది పైసలు బిళ్ళ దొరకలేదు కదా పావళా బిళ్ళ దొరికింది. పావలా యివ్వాలంటే మనసు బాధపడ్తోంది.

"చెప్పండి సార్ ! ఎదో ఒకటి తేల్చండి" అంటూ అనంతశయన సైకిల్ చక్రం ముందుకు వంగాడు కుర్రాడు. ఆ చక్రం లోంచి గాలి తీసేందుకు. అబ్బాయి వ్యాపార ధోరణికి ఆశ్చర్య పోయాడు శయనం. కుర్రాడు చాలా గట్టివాడులా వున్నాడు.

తప్పదు మరి పావలా బిళ్ళా యిచ్చాడు. శయనం. కుర్రాడు నిర్లక్ష్యంగా జేబులో వేసుకున్నాడు.

ఇంతలో యింకో శాస్త్రీ తన సైకిల్ని తోసుకుంటూ వచ్చింది. వెనక చక్రంలో గాలి లేదు. మీసాల పోలీస్ యీసైకిల్లో కూడా గాలి తీసేసుండాలి అవును ఆ అమ్మాయి యీ శాస్త్రీ క్కూడా కన్పించిందేమో ? వాకబు చేస్తే గురుడు మరీ బలిష్ఠంగా, వస్తాదులా వున్నాడు ! పోనీద్దూ ! మన కెందుకు అనుకుంటూ సైకెక్కాడు అనంతశయనం. వెధవ ఒన్ -వే ట్రాఫిక్ వల్ల అర ఫర్లాంగు దూరం ఆరు మైళ్ళకు పెరిగినట్లన్పించింది. ఇంకో ఐదు నిముషాల్లో సెక్రటేరియేట్ దాటి ఎల్. ఐ. సి. ఆఫీసు చేరుకున్నాడు అనంతశయనం.

పర్సనల్ లోన్స్ సెక్షనుకు వెళ్ళి వాకబు చేశాడు. నిరంజనానికి ఓవారం రోజుల క్రిందటే 'లోను' మంజూరయిందనీ, రెండు రోజుల క్రిందటే "డి. డి" ద్వారా పంపడం కూడా జరిగిందని



## నమ్మకం

సిటీ బస్‌లో చెకింగ్ జరుగుతోంది.


"టికెట్ ఏది?" అడిగాడు చలమయ్యని

జేబులు తడుముకుని "పో యిం ద" అన్నాడు చలమయ్య.

"నమ్మాలా?" అడిగాడు చెకింగ్ ఇన్స్పెక్టర్ వెటకారంగా.

"ఆర్టీసీకి నష్టం వస్తోందంటే మేం నమ్మటంలేదూ?" అన్నాడు చలమయ్య.

—ఎన్. సుధాకర్‌రావు (సికింద్రాబాద్)



తెలిపారు ఎంతో వినయంగా ! అనంతశయనం ఎందుకో ఆశ్చర్యపోయాడు. తమ ఆఫీసులో 'లోను' సాంక్షను కావాలంటే ఎన్ని ముడుపులు ఎంత హంగామా ?? వచ్చిన పని యింత సులభంగా తేలిందానికి ఎంతో సంతోషించాడు. విషయాన్ని ఒక కార్డు ముక్కలో గీకేసి అక్కడున్న పోస్టాఫీసులోనే పడేశాడు.

'టైం' చూసుకున్నాడు అనంతశయనం... రెండున్నర అయింది... ఎండ పొడ కూడా ఎక్కువగా వుంది. ఆఫీసా లేదు ఇంట్లో సంసారమా లేదు, వూరి కెళ్ళారు పండక్కని. ఏం చేయాలో తెలియలేదు అనంతశయనానికి. పోనీ ఏదైనా సినిమాకె ళ్తే...అవును 'మీరా'లో ఏదో తెలుగు పిక్చర్ ఆడుతున్నట్లుంది... 'మీరా' చేరుకున్నాడు శయనం... సైకిల్ని ఒక పక్కకు పుంచి టికెట్ల కోసం "క్యూ"లో నిలబడ్డాడు... పది నిముషాల్లో టికెట్టు దొరికింది పార్కింగ్‌లో సైకిల్ని అప్పజెప్పి. థియేటర్‌లోని కెళ్ళి కూచున్నాడు... అరెరే ! ఏదో చిన్నప్పటి సినిమా ! 'ఏ' సెవంత్ రన్నా" అయిన్నట్లుంది... ప్రక్కాయన్ని అడిగాడు అనంతశయనం "అవునండీ ! నేను కూడా బయట వున్న 'కట్ అవుట్' చూసి మోసపోయానండీ" అంటూ చెప్పాడు అయన... 'ఏ పిక్చర్ మార్నింగ్ షోయో, రెగులర్‌షోయో తెలియదు. అలా తికమక పెట్టేస్తారు థియేటర్ వాళ్ళు రకరకాల పోష్టర్స్‌తో... ! ఏమయితేనేం ? సినిమా'బోర్' కొట్టినా లోన చల్లగా వుంది. ఎ. సి. వేయడం వల్ల... సినిమా అయిపోయింది... తలంతా బరువుగా వుంది తలనొప్పి విపరీతంగా వుంది. వేడి వేడి 'టీ' పడాలి. సైకిల్ని నడిపించుకుంటూ 'లక్కీ రెస్టారెంట్' చేరుకొన్నాడు శయనం...

టేబుల్ మీదున్న గ్లాసుడు మంచి నీళ్ళు తాగాడు. వేడిగా వున్నాయి. సమోసాలు టీకి ఆర్డరిచ్చాడు శయనం.

వాష్‌బేసిన్ దగ్గర కెళ్ళి చేతులు కడుక్కుంటున్నాడు శయనం.

"ఏంది బే ! ఈ రోజు నీకు ముప్పై సైకిళ్ళొచ్చాయి ! అంటే ఆరు రూపాయలు. మూడు నాకిచ్చేయ్."

"అది కాద్సార్ ! ఇరవై సైకిళ్ళే వచ్చాయండి, సైకిలుకు ఇరవై పైసలు అంటే నాల్గు రూపాయలు ఇడగో నండీ మీ రెండు..."

"మజాక్ చేస్తున్నావ్ ! నేను గాలి తీసేసిన సైకిళ్ళు ముప్పై."

"లేద్సార్ ! ఇరవై ."

శయనానికి ఆరోజు మధ్యాహ్నం సంఘటన గుర్తొచ్చింది. అటువైపు వెళ్ళి చూశాడు. మీసాల పోలీసు. సైకిల్ పంపు కుర్రాడు ఆశ్చర్యపోయాడు. సమోసాలు తిన్నాడు 'టీ' తాగాడు చల్లగా వుంది.

శయనానికి ఎందుకో వింతగా వుంది ? లేపోతే శయనానికి, జటాయువు పరాంకుశానికి, మీసాల పోలీసుకు, సైకిల్ పంపు కుర్రాడికి ఎక్కడ వున్నాయి పోలికలు.

అందరూ బ్రతక నేర్చిన వాళ్ళే ! కాని ఒకొక్కరిది ఒక్కొక్క మార్గము. అంతే తేడా ! కాని అందరూ అవినీతి అంచునే దొర్లుతున్నారు ? కాని బాధితులు ఎవరు ? షంకరయ్యగా మారిన శంకరయ్య లాంటి సామాన్య మానవుడో ? మరి అనంతశయనమో ?...

✱

## చల్లగా

"ప్రియా! నీ కౌగిలి ఈవేళ ఇంత చల్లగా వుందేమిటి?" అడిగింది అరుణ, వరుణ్‌ని.

"ఇప్పుడే కూల్ డ్రింక్ తాగొచ్చా... డియర్!" అన్నాడు వరుణ్.

–'విజ్ఞాత' (కోరుమిల్లి)


ఒత్తుగా, నిగనిగలాడే,
ఆరోగ్యకరమైన కేశములకొరకు
స్వస్తిక్
పెర్‌ఫ్యూమ్డ్
కేస్టర్
హెయిర్ ఆయిల్




రోజంతా మీ కేశములను అందంగా,
మృదువైనవి మృదువుగానే ఉంచేందుకు—
స్వస్తిక్ పెర్‌ఫ్యూమ్డ్ కేస్టర్ హెయిర్
ఆయిల్‌ను మీ కుటుంబంలోని
వారంతా మెచ్చుకొంటారు.

స్వస్తిక్ హౌస్‌హోల్డ్ అండ్ ఇండస్ట్రియల్ ప్రోడక్ట్స్, బొంబాయి.

shilpi dm 13/78 tel